


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



| మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 24.02.2026 | సంపుటి : 3 | సంచిక :23 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Tuesday | 24.02.2026 | volume : 3 | Issue : 23 | Pages : 8 | Cost : 2/- |


# మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు

## ఎల్అండ్‌టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు




హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి.

హైదరాబాద్, రాజముద్ర న్యూస్ : 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే -మిగతా 2 లో..



ఆందోళన కలిగించేలా

# బెంగాల్లో చొరబాట్లు

### వికసిత బెంగాల్ బాధ్యత నాది

- బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం
- బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు -మిగతా 2 లో..



# గోవర్ధనగిరిధారిగా నారసింహుడు

### వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు.

యాదగిరిగుట్ట, రాజముద్ర న్యూస్ : తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహ మూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.


# పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షం

### బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి.

02




# రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి

### రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

వికారాబాద్, రాజముద్ర న్యూస్ : రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని -మిగతా 2 లో..





# తమిళనాడులో సర్ ప్రక్రియ పూర్తి

### రాష్ట్రంలో 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు

### తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

చెన్నై,ఫిబ్రవరి23 : తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పూర్తికావడంతో తుది జాబితాను ఎన్నికల సంఘం సోమవారంనాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మెంత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకున్నారు. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి -మిగతా 2 లో..



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 120 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 147 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 213 (కిలో) |
| స్కిన్ లెస్ | 243 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74




# నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు: కెటిఆర్

హైదరాబాద్, రాజముద్ర న్యూస్ : తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు -మిగతా 2 లో..

# విద్యుత్ సేవలు ఇక సులభం

- వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు సిద్ధం
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఒక ప్రకటనలో తెలిపారు.




హైదరాబాద్, రాజముద్ర న్యూస్ : విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా -మిగతా 2 లో..




# తెలంగాణ టిజి ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌విడుదల

- 23నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం
- మే 12న తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

హైదరాబాద్, రాజముద్ర న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని -మిగతా 2 లో..



# వికసిత బెంగాల్ బాధ్యత నాది

(మొదటిపేజీ తరువాయి)

జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ది చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## బంగాళాఖాతంలో
# అల్పపీడన ప్రభావం

**హైదరాబాద్,ఫిబ్రవరి23 :** ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు. నగరంలో ఆకాశం మేఘావృతం కాగా.. ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. మరోవైపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అబిడ్స్, బషీర్ బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాల్లోనూ వాన పడింది. ఎల్బీ నగర్, మలక్ పేట్, సరూర్ నగర్, చార్మినార్, బీఎన్ రెడ్డి, ఉప్పల్, నాగోల్, అంబర్ పేట్, వనస్థలిపురం, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో ఈదురు గాలులు బలంగా వీచాయి. వికారాబాద్ ప్రాంతంలో వీస్తున్న భారీ ఈదురు గాలులు ప్రస్తుతం హైదరాబాద్ దిశగా వేగంగా కదులుతున్నాయి. ఈ ప్రభావంతో సాయంత్రం 6 గంటల తర్వాత గచ్చిబౌలి, రాజేంద్ర నగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నగరంలో వాతావరణం చల్లబడితే, జిల్లాల్లో మాత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన (రాళ్ల వర్షం) కురిసింది. భారీ గాలుల కారణంగా షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. కొన్ని రేకుల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## తెలంగాణ టిజి ఎడ్‌సెట్
# నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల ప్రక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రు-సుముతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు , రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు. బీఈడీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

## ఎల్అండ్‌టి నుంచి
# మెట్రో రైలు పూర్తి స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించు కునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన ప్రక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉ ంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయి-ంలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం



తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయి ంపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన ప్రక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రం లో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు ఈ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యుమ రేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, అసలైన రెండో దశ జన గణన ప్రక్రియను వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, ఎలాంటి లోపాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

## రాహుల్ గాంధీని
# ప్రధాని చేసేందుకు సిద్ధం కండి



(మొదటిపేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు



ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ÷ుఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశు ద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు : కెటిఆర్


(మొదటిపేజీ తరువాయి)

చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహిం చబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధి లోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

# వాట్సాప్ ద్వారా విద్యుత్ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

స్థితి, సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొం దవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు వాట్సాప్ చాట్‌బాట్ చెక్ పెడుతుందన్నారు సీఎండీ. విద్యుత్ సరఫరాలో ఫిర్యాదుల నమోదుతో పాటు బిల్లు జారీచేయకపో యినా, ఆన్‌లైన్ బిల్లు చెల్లించాక ఆ సమాచారం అప్డేట్ కాకపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏవైనా సమస్యలు తలెత్తినా, విద్యుత్ లైన్లకు చెట్లకొమ్మలు తగిలినా, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా.. ఇలా పలురకాల ఫిర్యాదులను వాట్సా ప్ చాట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.



## తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు. తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ÷-లకెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది. ÷ుగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

# జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

- మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్‌ల భేటీ
- బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 23 :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలా వుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచార ణకు రాగా కోర్టు పరిశీలించింది.కౌంటర్ పిటిషన్ పై గడువు కావాల ని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయి దా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది . గత వారం రోజులకు పైగా సుమన్ మంచిర్యాల జిల్లా జైలులో ఉన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్ నిర్వహించాయి .



## అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

- విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ
- జిఎంఆర్, ఫిక్కీ సంస్థలతో ఒప్పందం
- ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమిలో ప్రారంభించను న్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్ట్రీ ట్రెనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ ట్రెనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహాగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం–పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పంటలకు తీవ్రంగా నష్టంతో రైతుల ఆందోళన



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిప డ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపో యింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. నష్టాలను అంచనా వేయడానికి సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాల్లో నివేదికలు సేకరిస్తున్నారు.





## జంటజలాశయాల్లో కాలుష్యంపై విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. జలాశయాల్లో మురుగు, పరిశ్రమల వ్యర్థాలు చేరి.. నీళ్లు కలుషితమవుతున్నాయంటూ వార్తాపత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. తాగునీటి జలాశయాల్లో వ్యర్థాలు చేరడంపై ఉన్నత న్యాయస్థానం జలమండలిని ప్రశ్నించింది. జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీని ప్రతివాదులుగా చేర్చింది. జంట జలాశయాల నిర్వహణపై 4 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

## కేజీబీవీ బెడ్స్ టెండర్లలో 100 కోట్ల కుంభకోణం

**లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభకోణం విషయంలో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వంలో చలనం లేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి అడ్డుకట్టలేకుండా కొనసాగుతోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థులు చదువుకునే కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల పేరుతో ఈ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు .నాసిరకం బంకర్ బెడ్స్ సరఫరా చేసి టెండర్లలో నియమ నిబంధనలను ఉల్లంఘించి ట్రూఫా , ముఫత్లాన్ కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12 వేల ఒక బెడ్డును లోకల్ ఎంఎస్ఎంఈలకు లకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో టెండర్‌లో భాగస్వామ్యం చేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే బెడ్డును రూ. 35 వేలకు మధ్యప్రదేశ్ నుంచి కొనుగోలు చేస్తూ ఒక్కో బొడ్డుపై 22 వేల రూపాయలను ఎస్టీమేషన్ కాస్ట్ పెంచి కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చారని ఆరోపించారు.

# నల్లగొండలో డెస్క్ జర్నలిస్టుల ఆందోళన





**నల్లగొండ, ఫిబ్రవరి 23 :** అక్రిడిటేషన్ల విషయంలో డెస్క్ జర్నలిస్టులకు చాలా అన్యాయం జరుగుతోందని, అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య పెంచి అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) ఆధ్వర్యంలో సోమవారం వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టులు సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించారని, గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి, ఎడిషన్ సెంటర్‌లో 8 మంది డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వగా ప్రస్తుతం కేవలం ఎడిషన్ సెంటర్‌కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారని, ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రిడిటేషన్లకు దూరం అవుతున్నారని మండిపడ్డారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్క్‌లు వేరుగా ఉంటాయని ప్రతి జిల్లాకు ఒక ఇన్‌చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు ఉంటారన్నారు. జీఓ ప్రకారం ఎడిషన్‌కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్‌చార్జిలకు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో పనిచేసే తాము తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నామని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేనివాళ్లమని, కనీసం అక్రిడిటేషన్ కార్డు ఉంటే హెల్త్ కార్డు అయినా తమకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి డెస్క్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్లు వచ్చేలా చూడాలని కోరారు. ఈ ధర్నాకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే 143, టీడబ్ల్యూజేఎఫ్ సంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు.

## గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

- ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం
- సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్విరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మలుపు తిరిగిన కన్నడ రాజకీయాలు

**మంత్రి పదవులు కోరుతూ 31 మంది లేఖ**

**బెంగళూరు, ఫిబ్రవరి 23 :** కర్ణాటకలో నాయకత్వ మార్పు కోసం జరుగుతున్న పోరు మరో మలుపు తిరిగింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో తమకు చోటు కల్పించాలని కోరుతూ తొలిసారి గెలిచిన 31 మందికి పైగా ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానానికి సోమవారంనాడు లేఖ రాశారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి ఎమ్మెల్యేలు ఈ లేఖ రాశారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నుంచి 38 మంది కొత్త వారిని ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి పంపిన విషయం మీకు తెలుసు. తద్వారా అసెంబ్లీలో కొత్త వారిని చూడాలని అనుకుంటున్నట్టు ప్రజలు స్పష్టమైన సందేశాన్నిచ్చారని అధిష్టానానికి రాసిన లేఖలో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అయితే మంత్రి వర్గంలో 34 మందికి చోటు కల్పించినప్పటికీ కొత్తగా ఎన్నికైన ఒక్క ఎమ్మెల్యేకు కూడా అవకాశం కల్పించలేదని అన్నారు. ఆ దృష్ట్యా తొలిసారి ఎన్నికైన సమర్థత కలిగిన యువ ఎమ్మెల్యేలకు మంత్రులుగా సేవ చేసే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పుకోవాలి

- నాయకత్వాన్నా ప్రాంతీయ పార్టీలకు అప్పగించాలి
- కాంగ్రెస్ నేత మిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 23 :** కాంగ్రెస్ వెటరన్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి సొంత పార్టీపై విమర్శల దాడి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి సారథ్య బాధ్యతల నుంచి రాహుల్‌గాంధీ తప్పుకోవాలని, ఆ బాధ్యతలను ప్రాంతీయ పార్టీల నేతలకు అప్పగించాలని కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ ఆయన సూచించారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్ వంటి సమర్థులైన నేతలు రాహుల్ గాంధీ నుంచి పగ్గాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల పలు ఎన్నికల్లో వైఫల్యాలను చవిచూడడాన్ని అయ్యర్ ప్రస్తావిస్తూ, మమతా బెనర్జీని దూరం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ లేకుంటే 'ఇండియా' కూటమి ఉనికికే ప్రమాదమని అన్నారు. కూటమి బాధ్యతలను తన చేతిలో పెట్టుకోకుండా ప్రాంతీయ పార్టీల నేతలైన స్టాలిన్, మమతా దీదీ, అఖిలేష్, తేజస్వి, ఇంకెవరికైనా రాహుల్ గాంధీ అప్పగిస్తారని ఆశిస్తున్నానని, వారయితే ఎక్కువ సమయం కేటాయించగలరని అయ్యర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మణిశంకర్ అయ్యర్ నిశిత విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొన్న ఒక కార్యక్రమానికి అయ్యర్ హాజరయ్యారు. పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పినరయి విజయన్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో నెట్టింది. మణిశంకర్ అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదని, ఆయన వ్యాఖ్యలు, వ్యాసాలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమని పేర్కొంది. కాగా, 'ఇండియా' కూటమి నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ అయ్యర్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ వెంటనే స్పందించింది.

## కలుషిత ఆహారం పెట్టారంటూ విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై దవాఖానల పాలవుతున్నారు. ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.

## నేపాల్లో లోయలో పడ్డ బస్సు

**18మంది మృతి**

**ఖాట్మండ్, ఫిబ్రవరి 23 :** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ధాడింగ్ జిల్లాలో ఓ ప్రయాణికుల బస్సు లోయలో పడి 18 మంది మృతిచెందారు. మరో 28 మంది గాయపడ్డారు. పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. బస్సు అదుపుతప్పి త్రిశూలీ నదిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 45 మందికి పైగా ప్రయాణికులున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, అతివేగం వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతరామన్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :** దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళు ‚.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



**మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి.

గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగుతున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి.

ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చువుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

- ముున్సిపల్ ఎన్నికల్లో డ్రామా నడిపించారు
- డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్మకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బ్జడెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ స్జబెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బ్జడెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీనీ గౌరవించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా చర్యలు తీసుకోలేదని

# తిరుమలలో నాకాబందీ

- విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు
- ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు



**తిరుమల, ఫిబ్రవరి 23 :** తిరుమలలో యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బిడి టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేపట్టబడింది. ప్రతి విభాగం వారు తమ తమ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకు న్నారు. అలాగే గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని స్పష్టం చేశారు. స్థానిక నివాసులు ఈ నాఖాబందీ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకారం అందించగా, తిరుమలలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో ఈ తనిఖీలు చేపట్టారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత
- కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 :** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

## మాజీ రైల్వే మంత్రి ముకుల్ రాయ్ మృతి

**కోల్‌కతా, ఫిబ్రవరి 23:** మాజీ రైల్వే మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ముకుల్ రాయ్ మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. రాయ్ మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నారు. అనేక అనారోగ్యాలతో బాధపడుతున్న రాయ్ కొన్ని రోజుల క్రితం కోమాలో ఉన్నారు. మృతదేహాన్ని ఆయన నివాసానికి తీసుకెళ్లి, అంత్యక్రియలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ముకుల్ రాయ్ ఆసుపత్రిలో, ఆయన నివాసంలో చికిత్స పొందుతున్నారు. తెలిసిన ముఖాలను కూడా ఆయన గుర్తించే సామర్థ్యాన్ని కోల్పోయారు. ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడు. ఆయన 2017లో బిజెపిలో చేరారు. ముకుల్ రాజీనామా తర్వా త, తృణమూల్ నుండి అనేక ఫిరాయింపులు జరిగాయి.

## పాలకల్తీ మరణాలపై చంద్రబాబు ఆరా

**అధికారులతో సమీక్షించి తక్షణ చర్యలకు ఆదేశం**

**అమరావతి, ఫిబ్రవరి 23 :** రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికుల అస్వస్థత, మరణాలపై సీఎం చంద్రబాబు ఆరా తీసారు. పాలకల్తీ వ్యవహారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో వర్చువల్‌గా ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న సాయాన్ని సీఎంకు వారు వివరించారు. మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు ఆదేశించారు. అధికారులు వెంటనే అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. బాదజతులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేశారని అధికారు లు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబా ల్లోని 73 మంది నుంచి రక్తనమూనాలను సేకరించామని.. మిగిలిన వారివి కూడా సేకరిస్తున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని సీఎంకు అధికారులు వివరించారు. పాల నమూనాలపై ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.

## పోలీస్ అధికారి సునీల్ కుమార్‌కు చుక్కెదురు

### సస్పెన్షన్ పొడిగించిన ప్రభుత్వం

**అమరావతి, ఫిబ్రవరి 23 :** సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం జూన్ 30వరకూ పొడిగించింది. ఆయనపై ఉన్న కేసుల దృష్ట్యా పవీవిరమణ వరకు ఇక విధుల్లో చేరే అవకాశం లేకుండా పోయింది. ఈ నెల 24 నాటికి ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలో 18న భేటీ అయిన రివ్యూ కమిటీ ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంతో పాటు అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ కొనసాగుతోంది. వీటితో పాటు ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై సోషల్ మీడియా వేదికగా ఆయన వ్యాఖ్యలు చేసిన అంశంపై విచారణాధికారి తన నివేదికను సమర్పించాల్సి ఉంది.ప్రస్తుతం నాలుగు కేసుల్లో ఆయనపై విచారణ జరుగుతున్నందున సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా రివ్యూ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సస్పెన్షన్‌ను తొలగించడం సబబు కాదని ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆయనపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్ పూర్తయ్యే వరకూ లేదా పదవీ విరమణల్లో ఏది ముందైతే అప్పటి వరకూ సస్పెన్షన్‌లో కొనసాగించాలని కమిటీ చేసిన సిఫారసులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఎస్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అభియోగాలపై సునీల్‌కుమార్‌ను ప్రభుత్వం తొలుత 2025 మార్చి 2న సస్పెండ్ చేసింది. అప్పటి నుంచీ ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

- నేడు అసెంబ్లీలో వివరాలు ప్రవేశ పెడతాం
- వైకాపా దేవదేవుడిని రోడ్డుకు లాంగింది
- మీడియాతో చిట్చాట్‌లో మంత్రి లోకేశ్

**అమరావతి, ఫిబ్రవరి 23 :** తిరుమలలో కొలువుదీరిన దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగా బయటపెడతామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలన్నీ మంగళవారం అసెంబ్లీలో పెడతామని తెలిపారు. సోమవారం అసెంబ్లీ లాబీలో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. సభకు రావడం సభ్యులుగా వారి బాధ్యత అంటూ వైసీపీ ఎమ్మెల్యేలకు ఆయన సూచించారు. అసెంబ్లీకి రమ్మని ఎవ్వరూ బొట్టుపెట్టి పిలవరంటూ ఈ సందర్భంగా వారికి చురకలంటించారు. దేవుడిని సైతం వైసీపీ రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమన్నారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు చేయడం అభ్యంతరకరమని లోకేశ్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణ వెల్లువెత్తాయి. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ నివేదికను ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది సిట్. అయితే ఈ వ్యవహారంలో తమ తప్పేమీ లేదంటూ వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాకుండా.. కూటమి ప్రభుత్వం తమపై అసత్య ప్రచారం చేస్తోందంటూ వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీలో మంగళవారం ప్రవేశపెడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరని వైకాపా ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైకాపా నేతలు రోడ్డు మీదకు తీసుకురావవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమన్నారు.

# రసవత్తరంగా శంకర్‌పల్లి రాజకీయం

- బిజెపిని వీడి బిఆర్‌ఎస్ చేరిన వాసుదేవ్ కన్నా, శ్రీకాంత్ రెడ్డి
- సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ చేరిక
- వాసుదేవ్ కన్నా రాకతో బిఆర్‌ఎస్ లో కొత్త ఉత్సాహం
- ఇక జీవితంలో పార్టీని వీడే ప్రసక్తే లేదు : వాసుదేవ్ కన్నా
- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- మున్సిపల్ బిఆర్‌ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బద్దం శశిధర్ రెడ్డి



**శంకర్‌పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి రాజకీయం రసవత్తరంగా మారింది. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే బిజెపి పార్టీకి చెందిన ఇద్దరు ప్రధాన నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సిటిజన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం రాజకీయంగా కొత్త మలుపు తిరిగింది. ఈ సమావేశానికి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను బద్దం శశిధర్ రెడ్డికి అధికారికంగా అప్పగించారు. పార్టీ శ్రేణులు, అనుచరులతో సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.

**బిజెపి నాయకులు రాకతో బిఆర్‌ఎస్‌లో నూతన ఉత్సాహం**

శంకర్ పల్లి రాజకీయాలలో కీలక మలుపు, బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ప్రముఖ నాయకులు భారీగా చేరడం చర్చనీయాంశమైంది. జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, శ్రీకాంత్ రెడ్డి తదితరులు సుమారు 60 మంది అనుచరులతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది . ఇది శంకర్ పల్లి మున్సిపల్, మండల రాజకీయాల్లో బీజేపీకి గట్టి దెబ్బగా చెప్పవచ్చు. ఈ చేరికలతో స్థానిక స్థాయిలో బీఆర్ఎస్ ప్రభావం పెరుగుతుందనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

**తక్కువ మెజార్టీ ఓటమి బాధాకరం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

ఈ సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ తరపున పోటీచేసిన కౌన్సిలర్ అభ్యర్థులు తక్కువ మెజార్టీతో ఓడిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేసినా, స్వల్ప తేడాతో ఓటమి చవిచూడాల్సి రావడం మనందరికీ బాధ కలిగించే విషయం అన్నారు. అయితే ఇది ముగింపు కాదని, ఇది కేవలం ప్రారంభమని స్పష్టం చేశారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో అధిష్టానం ఎంచుకున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన అందరూ అండగా నిలబడి చేవెళ్ల గడ్డపై బిఆర్‌ఎస్ జెండా ఎగరవేయాలని ఆమె పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, కష్ట సమయంలో అందరికీ పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసానిచ్చారు.

**కేసీఆర్ చేసిన అభివృద్ధి ప్రజలు మర్చిపోలేరు...**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని సబితమ్మ పేర్కొన్నారు. రైతు, మహిళ, విద్యార్థి, ఉద్యోగి, ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూర్చేలా రూపొందించిన పథకాల వల్లే బీఆర్ఎస్‌కు ప్రజల అభిమానం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.... రెండు సంవత్సరాల పాలనలో ఏమి సాధించారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా ...? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం చురుకుగా నడిచేదని, పెట్టుబడులు వెల్లువెత్తేవని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో ఆ రంగం పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. మాటలు ఎక్కువ, పనులు ఏమీ కనిపించడం లేదు అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందని, గత పది ఏళ్ల అభివృద్ధిని, ఈ రెండేళ్ల పనితీరును ప్రజలు గుర్తు తెచ్చుకోవాలని సూచించారు.

**కేసీఆర్ దీవెనతో, సబితమ్మ అండతో పార్టీకి పూర్వవైభం చేస్తాం : వాసుదేవ్ కన్నా**

కెసిఆర్ ఆశీస్సులతో, సబితమ్మ అండతో బిఆర్‌ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వాసుదేవ్ కన్నా తెలిపారు. ఇక జీవితంలో పార్టీ మారే ప్రసక్తే లేదని, సబితమ్మ అడుగుజాడల్లోనే ఇక తన రాజకీయ ప్రయాణం ముందుకెళ్తుందని ఆయన అన్నారు. సబితా ఇంద్రారెడ్డి ఏ పని అడిగినా నిరాకరించకుండా చేసే నాయకురాలని అన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకులు ఉన్న పార్టీలో ఉండటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సబితమ్మకు కేసీఆర్ అండగా ఉన్నారని, మనకు సబితమ్మ అండగా ఉంటుందని అన్నారు. ప్రజలకు మేలు చేసే పథకాలు తీసుకొచ్చిన నాయకత్వం వెంటే తమ రాజకీయ ప్రయాణం అని వాసుదేవ్ కన్నా, శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

**వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యం...**

మండల పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ....మున్సిపల్ ఎన్నికల్లో తక్కువ తేడాతో ఓడిన బాధ ఉన్నప్పటికీ కార్యకర్తల ఉత్సాహం తగ్గలేదన్నారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల, మున్సిపల్ నాయకులు, మాజీ ఎంపిపిలు, నూతన సర్పంచులు, నూతన కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





## గుడిసెలు వేసుకున్న పేదవారందరికీ పట్టాలు ఇవ్వాలి

- కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** చేవెళ్ల ట్టణంలో సర్వే నెంబరు 75 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో 2022 లో నియోజకవర్గంలోని నిరుపేదలందరూ కలిసి సిపిఐ జెండా పట్టుకొని గుడిసెలు వేసుకున్నారు. నాలుగు సంవత్సరాలు అయినా నేటికీ పట్టాలు ఇవ్వలేదని వారందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, వారు నివాసం ఉండే గుడిసెల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య డిమాండ్ చేశారు. శంకర్ పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 500 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు కానీ, స్థలాలు నేటికి చూపించలేదని , చేవెళ్లలో పట్టాలు ఇవ్వాలని, శంకర్ పల్లిలో ఇండ్ల స్థలాలు చూపించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కె రామస్వామి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు, చిత్తశుద్ధి ఉంటే చేవెళ్ల పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా ఇంటి స్థలం సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మోకిల పొన్నగుట్ట తండాలో రైతుల భూములను ల్యాండ్ పోలింగ్లో తీసుకున్న ప్రభుత్వం వారికి కేటాయించాల్సిన 800 గజాల స్థలాన్ని ఇవ్వకుండా వీరి పేరుతో ఉన్న భూమికి సంబంధం లేని వ్యక్తులకు ఎంజాయ్మెంట్ సర్వేలో వారి పేర్లను చేర్చి ఒరిజినల్ గిరిజన రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు.



## వార్డు సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**కౌన్సిలర్ ఉషాకిరణ్ విజయ్**

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** వార్డులోని సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని శంకర్ పల్లి మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ ఉషాకిరణ్ విజయ్ తెలిపారు. సోమవారం రోజు శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న 6వ వార్డు (శంకర్ పల్లి) కీ వెళ్లే రోడ్ పై గుంతలు పడటంతో గమనించిన కౌన్సిలర్ వాహన దారులు ఇబ్బందులకు గురికాకుండా తన స్వంత నిధులతో సిమెంట్ తో రోడ్ మారమ్మతులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో మౌలిక సదుపాయల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, వార్డు పరిధిలోని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని, వారి అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గీతావాహిని ఆధ్వర్యంలో గీతా పారాయణం

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** భగవద్గీత బోధనలు మనిషిని ధర్మమార్గంలో నడిపించి, జీవితానికి సరైన దిశ చూపిస్తాయని నిర్వాహకురాలు స్వతంత్ర, జీవని, గీత సభ్యులు తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమన్ దేవాలయంలో సోమవారం గీతా పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు సమూహంగా గీతా అధ్యాయాలను పారాయణం చేయగా కర్మయోగం, భక్తియోగం, జ్ఞానయోగం జీవనాన్ని సన్మార్గంలో నడిపిస్తాయని వివరించారు. ఫలితాలపై ఆశ లేకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించడమే గీత సందేశమన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సోమవారం, శనివారం పారాయణం కొనసాగుతుండగా ఇతర వాడల్లో కూడా నిర్వహించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సత్సంస్కారాలను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.




## శిశువు మృతి ఘటనపై విచారణ జరిపించాలి

**బి ఎస్ పి పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు వెన్నబోయిన రమేష్**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మరి గ్రామం లో శిశువు మృతి ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి దోషులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి మృతి చెందిన పాప తల్లిదండ్రులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కుటుంబ సభ్యులకు భద్రత కల్పించాలని బి ఎస్ పి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు వెన్నబోయిన రమేష్ డిమాండ్ చేశారు సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోఅంబేద్కర్ సెంటర్ వద్ద శిశువు మృతి ఘటనపై బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పాలేర్ అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నేబోయిన రమేష్ నాయకత్వం వహించారు. ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం కారణంగా శిశువు ప్రాణం కోల్పోయిందని ఆరోపిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో కుల, మత, పార్టీలకతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం బీఎస్పీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## పాఠశాలలోని త్రాగు నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

- స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్.
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై కూచిపూడి జగదీష్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** మండలపరిదిలోని బచ్చోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి ఒక పైపును తీసుకెళ్లారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ మోహన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనను గ్రామపంచాయతీ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ గ్రామ వార్డు సభ్యులు 7,9 వార్డు సభ్యులు, రామకృష్ణ, రాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి రమేష్, వీరస్వామి లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, వీలైతే పాఠశాలకు సహకరించండి కానీ దయచేసి ఇలాంటి చర్యలకు పాల్పడవద్దునని వారి కోరారు. గతంలో కూడా రెండుసార్లు ఇలానే పైపులను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న విద్యాలయం, దేవాలయం కంటే గొప్పది అని అలాంటి విద్యాలయం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి తప్ప ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడి పాఠశాలలోని విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను దూరం చేయవద్దని వారు కోరారు. గ్రామ పాలకవర్గం వెంటనే పాఠశాలలోని పైపు మరమ్మతులను చేపట్టి విద్యార్థులకు ఇబ్బంది కలవకుండా నీటి వసతులను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి తగిన ప్రజలు తీసుకోవాలని రమేష్ కోరారు.






**ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై కూచిపూడి జగదీష్**

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ ఫిర్యాదు అందించిన వెంటనే స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ వెంటనే స్పందించారు. పాఠశాలకు చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. వీలైనంత తొందరలోనే దోషులను గుర్తిస్తామని వారు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల అవరణంలోని నిఘా యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు.

## అంబేద్కరిస్టులను విడదీస్తున్న గూడెం మహిపాల్ రెడ్డికి బీఎస్పీ నేత సూటి ప్రశ్న

- అంబేద్కర్ విగ్రహం పెట్టేటప్పుడు డుమ్మా కొట్టిన మీరు తీయడానికి ఎందుకు అంత ఉత్సాహం
- గూడెం మీ తీరు మార్చుకో అంటున్న పటాన్ చెరువు బీఎస్పీ ఇన్చార్జి సుంకు వినయ్ కుమార్

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** రామచంద్రపురం పట్టణ పరిధిలోని జాతీయ రహదారి నేషనల్ హైవే 65 కు అనుకొని గత దశాబ్ద కాలం క్రితం తమ సొంత ఖర్చులతో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించడం జరిగిందని, ఇప్పుడు రోడ్డు విస్తరణలో భాగంగా ఈ విగ్రహాన్ని తరలించే కుట్ర చేయడం మానుకోవాలని పటాన్చెరువు బీఎస్పీ ఇన్చార్జి సుంకు వినయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు వారికి వత్తాసు పలుకుతున్న నేతలకు హితవు పలికారు. అప్పటి కాలానుగు లంగా మేమందరం కలిసి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల రూపాయి రూపాయి పోగుచేసి భారతరత్న బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని స్థాపించడం జరిగింది. ఆ మహనీయుని విగ్రహానికి వర్ధంతులు జయంతుల కార్యక్రమాలతో పాటు ఎటువంటి రాజకీయ కార్యక్రమాలు చేపట్టిన ఇక్కడి నుండే ప్రారంభించడం ఆనవాయితీగా సాగిపోతుంది. హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ విస్తరిస్తున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధిలో భాగంగా ఇక్కడి జాతీయ రహదారులను ప్రజల రవాణాకు అనుకూలంగా విస్తరించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ జాతీయ రహదారికి అనుకుని ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రామచంద్రపురం పట్టణ పరిధిలో ఉండడం, ఇక్కడి సమీప అగ్రకుల కుటుంబాల సమీపంలో ఉండడం, వారు జీర్ణించుకోలేకపోతున్నారని, ఇదే అదునుగా స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు వారికి వత్తాసు పలుకుతున్న కొంతమంది అంబేద్కర్ ఇస్టులను పోగుచేసి ఈ విగ్రహాన్ని ఇక్కడి నుంచి తరలించే ప్రయత్నం మానుకోవాలని సుంకు వినయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. జాతీయ రహదారికి అనుకొని ఉన్న ఈ అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చాలా స్థలాలు ఉన్నాయని వాటిని మేమే చూపించి మా యొక్క సొంత ఖర్చులతోనే ఈయన విగ్రహాన్ని మేమే నెలకొల్పుకుంటామని అందుకు సహకరిస్తే చాలు అని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఆనాడు బాబా సాహెబ్ విగ్రహాన్ని స్థాపించడానికి పిలిచిన రాణి నాయకులు ఈరోజు ఈ విగ్రహాన్ని తీసి పక్కన పెట్టడానికి ముందుకు వస్తున్న వీరికి ఏ విధంగా న్యాయం అనిపిస్తుందో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. రామచంద్రపురం పట్టణం జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఈ మహనీయుడు అంబేద్కర్ గారి విగ్రహాన్ని తరలించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబేద్కరిస్టులు పాల్గొన్నారు.





## గౌతంనగర్‌లో ఘనంగా క్రిస్మస్ విందు

**తెలంగాణ బిషప్ కౌన్సిల్ పొలిటికల్ వింగ్ చైర్మన్ రెవ. డా.ఆర్.ఏ.పాల్**

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్118 పరిధిలోని గౌతమ్ నగర్‌లో ఉన్న న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 20న క్రిస్మస్ విందు, థ్యాంక్స్ గివింగ్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు సోదరభావాన్ని చాటింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి అసెంబ్లీ క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ కో–ఆర్డినేటర్, జీజీఎం వ్యవస్థాపకుడు, తెలంగాణ బిషప్ కౌన్సిల్ పొలిటికల్ వింగ్ చైర్మన్ రెవ. డా.ఆర్.ఏ.పౌల్, ప్రముఖ ఆర్చ్ బిషప్ డా. డాక్టర్ ఎం.ఎస్. దయానంద్ హాజరై సభను ఆశీర్వదించారు. సభలో బిషప్ డా. ఆర్.ఏ. పాల్ ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తూ, క్రైస్తవ సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజానికి సేవ చేయడంలో ప్రభుత్వ సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ వేడుకలో ఎన్ జెఎం కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, 118 డివిజన్‌కు చెందిన పాస్టర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పుతో నేటి నుంచి
# ట్రంప్ టారిఫ్‌లు బంద్

- సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల
- సుంకాల డబ్బు రీఫండ్ చేయడంపై నో క్లారిటీ

**ప్రపంచదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన టారిఫ్‌లు చెల్లవని అగ్రరాజ్య సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తీర్పునకు అనుగుణంగా అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు చెల్లవని చెప్పిన టారిఫ్‌లను మంగళవారం నుంచి వసూలు చేయబోమని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ప్రకటించింది. 'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ట్రంప్ విధించిన టారిఫ్‌ల వసూళ్లను.. అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ నుంచి నిలిపివేయనున్నట్లు పేర్కొంది. ఇదే సమాచారాన్ని ఇప్పటికే దిగుమతిదారులకు అందజేసినట్లు తెలిపింది. అయితే, ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన టారిఫ్‌లను రిఫండ్ చేస్తారా? లేదా? అన్నదానిపై కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పష్టతనివ్వలేదు.**



**వాషింగ్టన్, ఫిబ్రవరి 23 :** దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడే వారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలి యన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నా రు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభు త్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమె రికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తా మని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ ప్రక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదా రుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణు లు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.



## అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్యకి కనకమామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరామర్శించారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా 20000/- రూపాయల చెక్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. సాంబయ్య కుటుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుంటామని, నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్ కి ధన్యవాదాలు తెలుపుకున్నారు.



## సిపిఎస్ ఉద్యోగుల నిరసన

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఎ బకాయిలను ప్రభుత్వం సకాలంలో చెల్లించకుండా,వాయిదాల రూపంలో పెంచుకుంటూ పోవడం బాధాకరమని సిపిఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ అన్నారు.సోమవారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు కాంప్లెక్స్ మీటింగ్ లో మధ్యాహ్న భోజనం విరామ సమయంలో ప్లకారులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ బకాయిలు సకాలంలో చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వలన ప్రస్తుతం ఆ వాయిదాల సంఖ్య 60 కు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాయిదాల రూపంలో రావాల్సిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరుకోవడంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రతినెలా పెండింగ్ బిల్లులకై చెల్లిస్తున్న 750 కోట్ల రూపాయలను సిపిఎస్ ఉద్యోగుల డిఎ బకాయిలు క్లియర్ చేయటానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో టీఎస్ సిపిఎస్ ఈయు ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాను,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్వేత,నరసింహారావు,శ్రీకాంత్,మోహన్,రవికృష్ణ తదితర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు

### మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్ కుమార్

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీని మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్ కుమార్ మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎన్ ఎలక్షన్ రెడ్డి తో కలిసి ఏసీపీ కార్యాలయంలో ఘనంగా అవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియా పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని,ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వీరబాబు,డిఎస్ఎస్సై యాకన్న, క్లబ్ అధ్యక్షులు చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, సంయుక్త కార్యదర్శి చిన్నం మధు, తదితరులు పాల్గొన్నారు.


## మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి

- డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్ పర్సన్
- ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్) నూతన కమిటీకి ఘన సన్మానం



**ఉప్పల్, రాజముద్ర న్యూస్:** ఉప్పల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిక్ ఫోరం ఫౌండర్, చైర్ పర్సన్ డాక్టర్. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.





## తమిళనాడులో 5.67కోట్ల మంది ఓటర్లు

### సర్ తుది జాబితా విడుదల

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయ్యింది. ఈ క్రమంలోనే సోమవారం తుది ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. రాష్ట్రంలో మొత్తం 5.67కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత ఎన్నికలతో పోలిస్తే 74లక్షల మంది ఓటర్లు తగ్గడం గమనార్హం. గతేడాది అక్టోబరు చివరి నాటికి రాష్ట్రంలో 6.41కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే 'సర్' ప్రక్రియ పూర్తయిన తర్వాత గతేడాది డిసెంబరు 19న ముసాయిదా ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేసింది. అందులో ఓటర్ల సంఖ్యను 5.43కోట్లుగా పేర్కొంది. అంటే.. దాదాపు 97లక్షల ఓటర్ల పేర్లను ఈసీ తొలగించింది. అనంతరం ఓటు హక్కు కోల్పోయిన వారు అభ్యంతరాలు తెలిపేందుకు కొంత గడువు కల్పించింది. వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం 27.53లక్షల మంది అర్హులైన ఓటర్లను చేర్చింది. 4.23లక్షల మంది అనర్హులను జాబితా నుంచి తొలగించింది. నేడు (ఫిబ్రవరి 23న) రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. ప్రస్తుతం తమిళనాడులో 5.67కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89కోట్ల మంది మహిళలు ఉన్నారు. అంటే గతంలో పోలిస్తే ఓటర్ల సంఖ్య 74లక్షల మేర తగ్గినట్లయ్యింది. అత్యధికంగా చెంగల్‌పట్టు జిల్లాలోని 27-శోలింగనల్లూర్ స్థానంలో 5.36లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా చెన్నైలోని 18-హార్బర్ నియోజకవర్గంలో 1.16లక్షల ఓటర్లు ఉన్నారని ఈసీ వెల్లడించింది. తమిళనాడు ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. అంతకంటే ముందు ఏప్రిల్‌లో శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చి మధ్యలో ఈసీవిడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఎన్నికలతో నటుడు విజయ్ టీవీకే పార్టీతో ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగుపెడుతున్నారు. డీఎంకే కూటమి, భాజపా-అన్నాడీఎంకే, టీవీకే పోరుతో ఈసారి ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.



## బంగ్లాదేశ్‌లో దారుణం..

### హిందూ మహిళపై సామూహిక అత్యాచారం

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది.ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

## ఏమిటో మాకు ఇన్ని విజయాలు

### డ్రగ్ మాఫియా డాన్ హతంపై ట్రంప్

**యూఎస్ :** మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో' ను హతమార్చిన ఘనతను సొంతం చేసుకోవడం కోసం అమెరికా, మెక్సికో పోటీపడుతున్నాయి. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో ఎల్ మెంచో మరణించిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.."అన్ని విషయాల్లోనూ మేమే గెలుస్తున్నాం. ఈ విధంగా అన్నింటిలో విజయం సాధించడం కూడా న్యాయం కాదు' అంటూ సోషల్ మీడియాలో సరదాగా పోస్ట్ చేశారు. అమెరికా నిఘా వర్గాల సమాచారంతోనే డ్రగ్ మాఫియా డాన్ 'ఎల్ మెంచో'ను మెక్సికో సైన్యం హతమార్చినట్లు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్న అనంతరం ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. అమెరికాకు మాదకద్రవ్యాలను సరఫ రా చేసే వారిపై కఠిన చర్యలు అమలయ్యేలా ట్రంప్ యం త్రాంగం చర్యలు చేపట్టిందని కరోలిన్ లీవిట్ తెలిపారు. అందులో భాగంగానే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించిన ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందన్నారు. అయితే అమెరికా నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్‌ను నిర్వహించినట్లు వస్తున్న



వార్తలను వాషింగ్టన్‌లోని మెక్సికో రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. డ్రగ్ మాఫియా డాన్‌ను బంధించడానికి చేపట్టిన ఆపరేషన్‌ను మెక్సికన్ ప్రత్యేక దళాలు ప్లాన్ చేసి నిర్వహించాయని తెలిపింది. ఈ విషయంలో అగ్రరాజ్యం కొంత సమాచారం (కాంప్లిమెంటరీ ఇంటెలిజెన్స్) మాత్రమే అందించిందని వెల్లడించింది.

# లాభాలతో ముగిసిన సూచీలు..



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ ఆ దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,906.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,814.71) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 83,486.15 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 479.95 పాయింట్ల లాభంతో 83,294.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 141.75 పాయింట్ల లాభంతో 25,713 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. క్వాలిటీ వాల్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5147 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.






## బంగారం, వెండి దిగుమతులపై
# ఆందోళన లేదు
### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి:** దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో సోమవారం ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ

హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం బయటపెట్టిన సంగతి తెలిసిందే.



# అభిషేక్ శర్మ ఎందుకు సరిగా ఆడలేకపోయాడంటే..:
## సునీల్ గావస్కర్

సూపర్ 8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఘోర పరాజయాన్ని మూట గట్టుకున్న విషయం తెలిసిందే. తాను ఆడిన మూడు మ్యాచుల్లో డకౌట్లు అయిన అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఈ మ్యాచ్ ద్వారా వరల్డ్‌కప్ 2026లో తన పరుగుల ఖాతా తెరిచాడు. అయితే అతడు కేవలం 15 పరుగులకే వెనుదిరిగి అభిమానులను మరోసారి తీవ్ర నిరాశకు గురిచేశాడు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు తెలివైన బంతులు సంధించారని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. అలాగే వారు భారత బ్యాటర్ అభిషేక్ శర్మను కట్టుదిట్టం చేశారన్నాడు. 'నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మొదటి బంతికే ఔటైనా.. తర్వాత బంతినీ ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. కానీ.. మ్యాచ్‌లో పరిస్థితి వేరు. ఒత్తిడి మిమ్మల్ని స్తంభింపచేస్తుంది. పెద్ద షాట్లు కొట్టనీయకుండా చేతులను కట్టిపడేస్తుంది. అతడు (అభిషేక్ శర్మ) ఒత్తిడి వల్లే స్వేచ్ఛగా ఆడలేకపోయాడు. అలాగే దక్షిణాఫ్రికా బౌలర్లు చాలా తెలివిగా వ్యూహరచన చేశారు. వారికి తెలుసు.. అతడు రూమ్ చేసుకుని ఆఫ్ సైడ్ ఆడతాడని. రబాడ సిక్స్ ఇచ్చిన తర్వాత కూడా అవిశ్రాంతంగా అభిషేక్ శర్మ ప్యాడ్లనే టార్గెట్ చేస్తూ.. బౌలింగ్ చేశాడు' అని సునీల్ గావస్కర్ విశ్లేషించాడు. అలాగే భారత బ్యాటర్ల షాట్ సెలక్షన్ సరిగా లేదని అతడు అన్నాడు.



## అప్పట్లో అక్షర్ పటేల్ ఆడిన ఇన్నింగ్స్
# గుర్తులేదా? : అశ్విన్

అహ్మదాబాద్ వేదికగా సూపర్ 8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీంతో సెమీస్ అవకాశాలను కాస్త సంక్లిష్టం చేసుకుంది. అలాగే ఈ మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్‌ను కాదని, వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ నిర్ణయాన్ని తప్పుబట్టాడు. అక్షర్‌పటేల్‌ను కచ్చితంగా ఆడించి ఉండాల్సిందన్నాడు. అలాగే.. అతడు గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లో విరాట్ కోహ్లీతో కలిసి నిర్మించిన భాగస్వామ్యాన్ని ప్రస్తావించాడు. 'ఐపీఎల్‌లో జట్లలో మార్పులు చేర్పులు చేయొచ్చు. 14 మ్యాచ్‌లు ఆడాల్సి వస్తుంది కాబట్టి తప్పదు. కానీ ఐసీసీ టోర్నమెంట్లలో జట్టును ఎంత స్థిరంగా కొనసాగిస్తే అంత మంచిది. ఎడమచేతి వాటం బ్యాటర్లను ఎదుర్కొనేందుకు వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవడాన్ని నేను 100 శాతం అంగీకరిస్తాను. కానీ అక్షర్ పటేల్ టీ20 ఫార్మాట్లో అత్యంత కీలకమైన ఆటగాడు' అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు. అలాగే అక్షర్ పటేల్ టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో ఎలాంటి ఇన్నింగ్స్ ఆడాడో కూడా.. అశ్విన్ గుర్తు చేశాడు. అహ్మదాబాద్ వేదికగా దక్షిణాఫ్రికాతో టీమ్‌ఇండియాతో జరిగిన మ్యాచ్‌లోనూ అక్షర్ పటేల్ ఆడి ఉంటే.. గత పొట్టిప్రపంచకప్ ఫైనల్‌లో ప్రదర్శననే పునరావృతం చేసి ఉండేవాడని అభిప్రాయపడ్డాడు. 'గత టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యాయి. అప్పుడు క్రీజులోకి వచ్చిన అక్షర్‌పటేల్.. విరాట్ కోహ్లీతో కలిసి 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో టీమ్‌ఇండియా 170 పరుగుల మార్క్‌ను దాటింది' అని రవిచంద్రన్ అశ్విన్ గుర్తు చేశాడు. అలాగే రింకు సింగ్‌ను నం.8లో ఆడించడాన్ని అతడు తప్పు బట్టాడు. 'రింకు సింగ్‌తో నం.8లో బ్యాటింగ్ చేయించడం ఏంటి? జట్టులో 8 మంది బ్యాటర్లున్నారు. అలాంటప్పుడు అతడిని అంత దిగువన ఆడించకుండా ఉండాల్సింది. వాషింగ్టన్ సుందర్‌ను అగౌరవ పరచడం లేదు. అతడి బ్యాటింగ్ నైపుణ్యాలు మనందరికీ తెలుసు. దక్షిణాఫ్రికాతో ఓటమి టీమ్‌ఇండియాకు ఒక గుణపాఠం. సరైన సన్నద్ధత లేకుండా మ్యాచ్‌లు ఆడేందుకు రావొద్దు' అని అశ్విన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

## అందుకే అక్షర్‌ను
# పక్కన పెట్టాల్సి వచ్చింది
### టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్



సూపర్ 8 పోరులో భారత్.. దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టీ20 జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లోనూ సుందర్ తన ప్రభావం చూపలేదు. రెండు ఓవర్లు బౌలింగ్ వేసిన అతడు 17 పరుగులిచ్చి వికెట్లేమీ తీసుకోలేదు. జట్టును ఆదుకోవాల్సిన కీలకమైన సమయంలో కేవలం 11 పరుగులు (11 బంతుల్లో) చేసి పెవిలియన్‌కు చేరాడు. దీంతో అక్షర్ పటేల్‌ను ఆడించి ఉంటే.. ఫలితం మరోలా ఉండేదని టీమ్‌ఇండియా అభిమానులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అక్షర్‌పటేల్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకున్న అంశంపై టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ స్పందించాడు. జట్టు కూర్పు కోసమే ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించాడు. 'మేం ప్లేయింగ్ ఎలెవన్ గురించి కొన్ని రోజులుగా తీవ్రంగా చర్చించుకున్నాం. జట్టు కూర్పులో వైవిధ్యం కోసం వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నాం. బ్యాటింగ్ డెప్త్ కోసం రింకుసింగ్‌ను కొనసాగించాం. అయితే అంతమాత్రాన అక్షర్ పటేల్ ప్రాధాన్యం తగ్గించినట్లు కాదు. అతడు జట్టులో కీలకమైన ఆటగాడు' అని ర్యాన్ టెన్ అన్నాడు. అలాగే జట్టు ఎంపిక కష్టంగా ఉంటోందని వివరించాడు. 'మేం 15 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేయడానికి ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయాన్ని ఆటగాళ్లు అర్థం చేసుకుంటారనుకుంటున్నా. అక్షర్ పటేల్ సైతం ఇదే స్ఫూర్తితో దాన్ని తీసుకుంటాడని నేను ఆశిస్తున్నా' అని ర్యాన్ టెన్ పేర్కొన్నాడు.

### సంజు శాంసన్ తిరిగి జట్టులోకి వస్తాడా..!

సంజు శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలున్నాయని దక్షిణాఫ్రికాతో మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్.. హింట్ ఇచ్చాడు. 'ప్రస్తుతం భారత జట్టులో చక్కటి ఆటగాళ్లున్నారు. అయితే వారికి పెద్దగా అనుభవం లేదు. సంజుశాంసన్ అద్భుతమైన ఆటగాడు. టాప్ ఆర్డర్‌లో కుడిచేతి వాటం బ్యాటర్‌గా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తాడు. కీలకమైన మ్యాచ్‌ల నేపథ్యంలో రాబోయే కొన్ని రోజుల్లో ఇది చర్చనీయాంశంగా ఉంటుందని భావిస్తున్నా' అని ర్యాన్ టెన్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యల ద్వారా అతడు రాబోయే మ్యాచుల్లో సంజుశాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కే అవకాశమున్నట్లు చెప్పినట్లైంది.

# జింబాబ్వేపై వెస్టిండీస్ ఘన విజయం



**ముంబయి:** టీ20 ప్రపంచ కప్ 2026లో జింబాబ్వేతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో వెస్టిండీస్ 107 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. కొండంత లక్ష్యఛేదనలో జింబాబ్వే 17.4 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. ఎనిమిదో స్థానంలో వచ్చిన బ్రాడ్ ఇవాన్స్ (43; 21 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులు) మాత్రమే పోరాడాడు. డియోన్ మైయర్స్ (28), సికిందర్ రజా (27), మరుమాని (14), టోనీ మున్యాంగా (14) పరుగులు చేశారు. ఒక దశలో జింబాబ్వే 103 పరుగులకే 9 వికెట్లు కోల్పోగా ఇవాన్స్ మెరుపులు మెరిపించడంతో స్కోరు 140 దాటింది. కరేబియన్ జట్టు బౌలర్లలో గుడాకేష్ మోటి 4, అకిల్ హోస్సేన్ 3, మాథ్యూ ఫోర్డ్ 2, జేసన్ హోల్డర్ ఒక వికెట్ పడగొట్టారు. ప్రస్తుతం సూపర్-8 గ్రూప్-1లో ఒక్కో విజయం సాధించిన వెస్టిండీస్ (5.350), సౌతాఫ్రికా (3.800) టాప్-2లో ఉన్నాయి. భారత్ (-3.800), జింబాబ్వే (-5.350) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో షిమ్రోన్ హెట్‌మయెర్ (85; 34 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్సులు), రోవ్‌మన్ పావెల్ (59; 35 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) హాఫ్ సెంచరీలు సాధించారు. ఆఖర్లో షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (31; 13 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), రొమారియో షెఫర్డ్ (21: 10 బంతుల్లో 3 సిక్సులు), జాసన్ హోల్డర్ (13; 4 బంతుల్లో 2 సిక్సులు) దూకుడుగా ఆడారు. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (9), షై హోప్ (14) విఫలమయ్యారు. జింబాబ్వే బౌలర్లలో ఎన్‌గరవా 2, ముజరబాని 2, బ్రాడ్ ఇవాన్స్, క్రెమెర్ చెరో వికెట్ తీశారు.




## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో
# రూ.590 కోట్ల మోసం

**ముంబయి:** హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం వెల్లడించింది. బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఈ విషయాన్ని వెల్లడించడంతో పాటు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. చండీగఢ్‌లోని ఒక శాఖలో కొంతమంది ఉద్యోగులు హరియాణా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాల్లో ప్రాథమికంగా అనధికారిక, మోసపూరిత కార్యకలాపాలు నిర్వహించినట్లు గుర్తించినట్లు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ పేర్కొంది. ఇతర వ్యక్తులు/సంస్థలు/కౌంటర్‌పార్టీలు కూడా ఇందులో భాగమయ్యే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం మోసం విలువను రూ.590 కోట్లుగా అంచనా వేసింది. తదుపరి సమాచారం, క్లెయిమ్‌ల ధ్రువీకరణ, రికవరీల ఆధారంగా తుది మొత్తాన్ని నిర్ణయిస్తామని వివరించింది. హరియాణా ప్రభుత్వ విభాగం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌తో బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహిస్తోందని.. రుణదాతకు వెల్లడించని తేదీన క్లోజర్, బ్యాలెన్స్ బదిలీ కోసం మరొక బ్యాంకుకు అభ్యర్థన అందిందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. ఈ ప్రక్రియలో ఖాతాలోని బ్యాలెన్స్‌తో పోలిస్తే, పేర్కొన్న మొత్తంలో వ్యత్యాసం కనిపించింది. అలాగే ఈ నెల 18 నుంచి హరియాణా ప్రభుత్వ సంస్థల ఇతర ఖాతాల్లో కూడా ఇలాంటి సమస్యలు గమనించినట్లు వివరించింది.

### భారీగా పతనమైన బ్యాంక్ షేర్లు

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు సోమవారం నాటి ట్రేడింగ్ ఆరంభం నుంచి భారీగా పతనం అవుతున్నాయి. ఒకానొక దశలో దాదాపు 20%శాతం పతనమయ్యాయి. ఆ తర్వాత కొద్దిగా కోలుకొన్నా.. భారీ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. తమ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచిలో రూ.590 కోట్ల మేరకు కుంభకోణం జరిగినట్లు అనుమానిస్తున్నామని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రకటించింది. గవర్నమెంట్ ఖాతాల నిర్వహణలో ఈ మోసం జరిగినట్లు భావిస్తున్నారు. ఫలితంగా ఇన్వెస్టర్లలో ఆందోళన తీవ్రమైంది. దీంతో నేడు ట్రేడింగ్ మొదలైన వెంటనే ఈ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇక ఉదయం 11.08 సమయంలో 15.28శాతం నష్టంతో రూ.70.75 వద్ద ట్రేడవుతున్నాయి. హరియాణా ప్రభుత్వ విభాగం ఒకటి ఈ బ్యాంకులో తమ ఖాతాను క్లోజ్ చేసి నిధులను బదిలీచేయమని కోరగా ఈ కుంభకోణం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సదరు విభాగ పుస్తకాల్లో నగదు.. బ్యాంక్‌ఖాతాలో మొత్తానికి సరిపోలకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో హరియాణా ప్రభుత్వంలోని పలు శాఖలు తమ ఖాతాలను సరిచూసుకోవడం మొదలుపెట్టాయి. అయితే చండీగఢ్ శాఖలోని ఖాతాల్లోనే ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

www.rajamudranews.com
రాజముద్ర
తెలుగు దిన పత్రిక



## ఇండియన్ సినిమాల్లో నటించడానికే ఇష్టపడతా

ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో ప్రియాంక తన కెరీర్ గురించి మనసు విప్పి మాట్లాడింది. బాలీవుడ్‌ను వదిలేయడం వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. "నేను బాలీవుడ్‌ను కావాలని వదిలేయలేదు. అక్కడ వరుస సినిమాలు చేస్తున్న సమయంలోనే నా మార్కెట్‌ను విస్తరించుకోవాలని ఆశపడ్డాను. కానీ ఒకానొక దశలో నా కెరీర్ ఒకే చోట ఆగిపోయినట్లు అనిపించింది. నాకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోవడం, కావాలని నన్ను పక్కన పెట్టడం నన్ను తొక్కేయాలని చూడటం వంటి కారణాల వల్ల తీవ్ర ఒత్తిడికి గురయ్యాను" అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఆ క్లిష్ట పరిస్థితుల్లోనే తనను తాను నిరూపించుకోవడానికి హాలీవుడ్ వెళ్లాలని నిర్ణయించుకున్నానని, అక్కడ సుస్థిర స్థానం సంపాదించుకున్నానని తెలిపింది. అంతేకాకుండా తాను ఎప్పటికీ ఇండియన్ సినిమాల్లో నటించడానికే ఇష్టపడతానని చెప్పింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# విజయ్ దేవరకొండ- రష్మిక
# పెళ్లి సందడి మొదలు

## పెళ్లి కోసం ఉదయ్‌పూర్‌కు బయల్దేరిన జంట

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ– రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతు న్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగ నుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయపూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. గత కొంతకా లంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటిం చారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహా నికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు. మీరు ప్రేమగా పెట్టిన పేరు 'విరోష్'. మీ అందరి ఆశీర్వాదాలతో జంటగా మీ ముందుకు వస్తున్నాం. 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్" అంటూ ఎమోషనల్‌గా రాసుకొ చ్చారు. ఉదయపూర్‌లో పెళ్లి అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఓ లగ్జరీ హోటల్‌లో వేడుకకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు,




పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకాను న్నారని సమాచారం. లఅభిమానులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ కలల కపుల్ పెళ్లి వేడుక సోషల్ మీడియాలో మరింత సందడి చేయనుంది.

# సాయి పల్లవికి ఏడు బ్లాక్ లేడీ అవార్డులు

భారతీయ చిత్ర పరిశ్రమలో గ్లామర్ కంటే నటనకే ప్రాధాన్యతనిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న నటి సాయి పల్లవి. తాజాగా కేరళలోని కొచ్చిలో జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ (2026) వేదికగా ఆమె ఒక అద్భుతమైన చరిత్రను సృష్టించింది. తక్కువ కాలంలోనే అత్యధిక ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్న నటిగా ఆమె రికార్డులకెక్కింది. 'అమరన్' చిత్రానికి గాను ఉత్తమ నటి (తమిళం) అవార్డును అందుకోవడంతో ఆమె ఖాతాలో మొత్తం 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు చేరాయి. కేవలం 10 ఏళ్ల సినీ ప్రయాణంలో, అది కూడా కేవలం 20 సినిమాలు కూడా పూర్తి చేయకుండానే సాయి పల్లవి ఈ స్థాయికి చేరుకొని అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ప్రేమమ్ (మలయాళం): 'మలర్' టీచర్‌గా తన తొలి సినిమాతోనే 'బెస్ట్ ఫిమేల్ డెబ్యూ' అవార్డు దక్కించుకుంది. ఫిదా (తెలుగు): 'భానుమతి' పాత్రలో తెలంగాణ భాషతో మెప్పించి 'ఉత్తమ నటి'గా తొలి తెలుగు ఫిల్మ్‌ఫేర్. శ్యామ్ సింగ రాయ్ (తెలుగు): దేవదాసి పాత్రలో ఆమె పండించిన భావోద్వేగాలకు 'ఉత్తమ నటి' అవార్డు వచ్చింది. అలాగే నాగచైతన్యతో చేసిన లవ్ స్టోరీ (తెలుగు): సినిమాకు కూడా 'ఉత్తమ నటి' పురస్కారం లభించింది. ఇక విరాటపర్వం (తెలుగు): వెన్నెల పాత్రలో ఆమె అద్భుత నటనకు 'ఉత్తమ నటి (క్రిటిక్స్)' అవార్డు రాబట్టింది. గార్గి (తమిళం): తండ్రి కోసం పోరాడే కూతురిగా ఆమె నటనకు 'ఉత్తమ నటి' (తమిళం) అవార్డు. అమరన్ (తమిళం): ఇటీవల విడుదలైన ఈ చిత్రంలో 'ఇందు రెబెకా వర్గీస్' పాత్రకు గాను తాజాగా 7వ ఫిల్మ్‌ఫేర్ అవార్డును సొంతం చేసుకుంది. మూడు వేర్వేరు భాషల్లో (తెలుగు, తమిళం, మలయాళం) ఉత్తమ నటిగా అవార్డులు గెలవడమే



కాకుండా, కెరీర్ మొదలుపెట్టిన పదేళ్లలోనే ఏడు 'బ్లాక్ లేడీ' విగ్రహాలను ఇంటికి తీసుకెళ్లడం సాయి పల్లవికే సాధ్యమైంది.




## ది ప్యారడైజ్ నుంచి ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.



## అల్లువారింట పెళ్లి జోష్
### పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానం

అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్–నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ –నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.




## త్రివిక్రమ్-వెంకి కాంబోలో ఎకె 47

టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట. 10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆరా ఆఫ్ ఉస్తాద్
# రెండో పాట విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి దర్శకుడు హరీష్ శంకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుపుకుంటుంది. ఇందులో భాగంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో పాటను విడుదల చేశారు.




Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com